

అశ్వాపురం: బీఆర్ఎస్‌లో చేరిన వారితో రేగా కాంతారావు



మణుగూరు టౌన్: సమావేశంలో పాల్గొన్న రేగా సుధారాణి, నాయకులు



పినపాక: పెంటన్నగూడెంలో ప్రచారం



మణుగూరు టౌన్: రేగులగండిలో ప్రచారం చేస్తున్న నాయకులు

# అందరి చూపు.. 'కారు' వైపు..!

అశ్వాపురం, నవంబర్ 25: అందరి చూపు.. 'కారు' వైపే ఉందా..?! పినపాక నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలను, ఓటర్ల మనోగతాన్ని చూస్తుంటే 'ఔను' అనే అనిపిస్తున్నది. కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి ఇప్పటికే అనేకమంది 'కారు' ఎక్కేశారు. ఓటర్లు కూడా 'కారు' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని వేములూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాల వారు శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు సమక్షంలో 'కారు' ఎక్కేశారు. వారికి రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మండలంలోని మనుబోతులగూడెం పంచాయతీ వేములూరు గ్రామంలోని పొడియం నాగేశ్వరరావు గుంపులో రేగా కాంతారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి సాధించిందని, గడప గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. తనను ఈ రెండే గెలిపిస్తాయని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు-ప్రజాప్రతినిధులు కోడి అమరేందర్, సూది రెడ్డి సులక్షణ, కంచుగట్ల వీరభద్రం, గోపిరెడ్డి, లక్ష్మారెడ్డి, అశోక్‌కుమార్, కందుల కృష్ణార్జునరావు, ఈదర సత్యానారాయణ, చిలకా వెంకటరామయ్య, గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లపల్లి, నవంబర్ 25: మండలంలోని మర్కోడు పంచాయతీ సుద్దరేవు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 65 కుటుంబాల వారు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారిక బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నర్సింహరావు, ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, సర్పంచ్ శంకర్‌బాబు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

### రేగాతోనే అభివృద్ధి, సంక్షేమం

మణుగూరు టౌన్, నవంబర్ 25: రేగా కాంతారావు నాయకత్వంలోనే తమకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాయని ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్, ఎలక్ట్రీషియన్స్ అండ్ ప్లంబర్స్-హెల్పర్స్ యూనియన్ల నాయకులు అన్నారు. కత్తి రాము అధ్యక్షతన వారు శనివారం మణుగూరులో సమావేశమయ్యారు. ముఖ్య అతిథిగా రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి పాల్గొన్నారు. యూనియన్ల నాయకులు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గాన్ని రేగా కాంతారావు అభివృద్ధి చేశారని అన్నారు. ఇది కొనసాగాలంటే.. ఆయనను మరోసారి గెలిపించాల్సిందేనన్నారు. కారు గుర్తుకే ఓటేస్తామని, రేగా కాంతారావును గెలిపించుకుందామని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. నాయకులు వట్టం రాంబాబు, ఎస్కే మౌలానా, పప్పుల సత్యానారాయణ, ఎస్కే నాగుల్‌మీరా, సుధావెంకటేశ్వర్లు, పాయం నర్సింహారావు, చందర్, తురక రామకోటి, మధుబాబు, కణతాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### రేగా సుధారాణి పరామర్శ

ఆళ్లపల్లి, నవంబర్ 25: తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు జానీమియా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను శనివారం రేగా కాంతారావు సతీమణి సుధారాణి పరామర్శించారు. ఆమె వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

### ఇంటింటి ప్రచారం

మణుగూరు టౌన్, నవంబర్ 25: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బుద్దరాజు నవీన్‌రాజు, ఎన్ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

గుండాల, నవంబర్ 24: రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి రేగా సుధారాణి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు మండలంలో శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మోకాళ్ళ వీరస్వామి, తెల్లం భాస్కర్, రవీందర్ రెడ్డి, వట్టం రవి, సయ్యద్ అజ్జు, మోకాళ్ళ అనిల్, ఢిల్లీ నాగేశ్వరరావు, పద్మారావు, రాజ్ కోటి తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం, నవంబర్ 25: మండలంలోని కొత్తగూడెం పంచాయతీలో ఎంపీపీ రేగా కాళిక శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పినపాక, నవంబర్ 25: మండలంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు-నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొండేరు రాము, వెంకటనారాయణ, పురుషోత్తం, సంతోష్, దుర్గారావు, గోవర్దన్, నర్సింహారావు, సంపత్ పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, నవంబర్ 25: మండలంలోని వేపలగడ్డలో బీఆర్ఎస్ నాయకులు, రేగా అభిమానులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

సారపాక, నవంబర్ 25: సారపాకలోని బసప్ప క్యాంప్, సుందరయ్య నగర్, ముత్యాలంపేట, కండక్టర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, బాలి శ్రీహరి, కనుకు వెంకటేశ్వర్లు, అప్పారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఆళ్లపల్లి: సుద్దరేవు గ్రామస్తులతో రేగా సుధారాణి



బూర్గంపహాడ్: వేపలగడ్డలో ప్రచారం



గుండాల: లింగాపురం గ్రామస్తులతో రేగా సుధారాణి



కరకగూడెం: కొత్తగూడెంలో ప్రచారం

## ఎన్నికల సిబ్బందికి బ్యాలెట్ ఓటింగ్



ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్నికల సిబ్బంది

మణుగూరు టౌన్, నవంబర్ 25: ఎన్నికల్లో విధుల్లో పాల్గొంటున్న వీవోలు, ఏవీవోలు, పోలీస్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు తదితరులు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు శనివారం బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. పినపాక అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ రాఘవరెడ్డి పాలొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

బూర్గంపహాడ్, నవంబర్ 25: మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామస్తుడు పల్లపు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. మృతదేహాన్ని జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబీకులకు సంతాపం, సానుభూతి తెలిపారు. అంత్యక్రియలకు రూ.5వేలు అందజేశారు. ఉప సర్పంచ్ ఎడమకంటి ఝాన్సీ, బీఆర్ఎస్ నాయకులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, మదమంచి రాజేశ్వరరావు, రామకృష్ణ, శివ, బిజ్జం శ్రీకాంత్‌రెడ్డి, వసంత పాల్గొన్నారు.

## 'బ్రిలియంట్' విద్యార్థినికి అభినందన



సారపాక, నవంబర్ 25: సత్యసాయి సేవాసమితి ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో స్థానిక బ్రిలియంట్ జూనియర్ కళాశాల ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని చిట్టూరి దుర్గాభవాని ప్రథమ బహుమతి సాధించింది. ఆమెను బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ శనివారం అభినందించారు.

## 'ఆ పాపం కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌లదే'




మాట్లాడుతున్న మోరె భాస్కర్‌రావు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 25 : ఇందిరాగాంధీ నేతృత్వంలో ఎమర్జెన్సీకి మద్దతు పలికిన నీచాతినీచమైన చరిత్ర కమ్యూనిస్టులదని, అలాంటి పార్టీ నేడు ఒక్క స్థానంలో పోటీ చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ దగ్గర మోకరిల్లి ఎర్రజెండా విలువలు తీసిన జాతీయ నాయకులు నారాయణ, కూనంనేని సాంబశివరావులే అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోరె భాస్కర్‌రావు, తొగరు రాజశేఖర్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజలంతా ఇబ్బందులుపడ్డారని, మీడియా గొంతు నొక్కిన కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టులు వత్తాసు పలికి ప్రజల హక్కులను కాలరాసిన చరిత్రను ప్రజలు మరిచిపోలేదన్నారు. సింగరేణిలో కార్మికుల హక్కులను పోగొట్టిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు, కాంగ్రెస్‌లేనని అలాంటి వారు ప్రస్తుతం ఉమ్మడిగా పోటీ చేస్తూ సుద్దులు పల్లెవేస్తున్నారని కార్మికలోకం ఆ పార్టీలను క్షమించదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుపై ఆ పార్టీ జాతీయ నాయకుడు కె.నారాయణ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ సాధించి అధికారం చేజిక్కించుకోబోతున్నామని జోస్యం చెప్పారు. వనమాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల ఉషారాణి, బండి రాజుగౌడ్, దిడ్డి రామన్, కలకోటి ఐలయ్య, సంగెపు రాంప్రసాద్, మధు, యూసుఫ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

మధిరరూరల్, నవంబర్ 25: కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు ప్రజలను కోరారు. సిరిపురం గ్రామంలో శనివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. సిరిపురం గ్రామాభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, సంక్షేమ పథకాలు, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. గ్రామంలో ఎంతో మంది పేదవారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్‌దేనని, చుట్టం చూపుగా వచ్చేవారిని ఓడించాలంటూ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, గుర్రం రామారావు, కోన నరేందర్‌రెడ్డి, కనకపూడి పెద్దబుచ్చయ్య, కటికల వెంకటసత్యనారాయణరెడ్డి, చావా వేణు, గుర్రాల సైదిరెడ్డి పాల్గొన్నారు.